
వేకువ రాగం
కవితలు
పుట్ల హేమలత

# వేకువ రాగం

కవితలు

రచన

డా.పుట్ల హేమలత



ప్రచురణ

విహంగ ఎలక్ట్రానిక్ & ప్రింట్ మీడియా

**Vekuva raagam**

**A collection of poems**

**by Dr. Putla Hemalatha**

**E-Book Edition**

**December , 2014**

**Copy rights : Putla Hemalatha**

**Pages – 80**

**Price: 70/-Rs**

**Cover page : Hemalatha Putla**

**Emil-vihanga.patrika@gmail.com**

# విషయ సూచిక


నా మాట

1.దాగుడు మూతలు

2.ట్రోజన్ హార్స్

3.దస్తఖత్

4.క్షణాలు జారిపోతున్నప్పుడు ...

5.పిండాల బావి

6.జ్ఞాపకాల తెరలు

7.తృష్ణ

8.రెడ్ రిబ్బన్ !

9.జిగినీ పరదాలు

10.యాసిడిజం

11.అమ్మ కోసం ఓ రోజు

12.జ్వాల

13. స్వప్నముఖి

14.మేంగో  షవర్స్

15.వర్ణ యుద్ధం

16.సాలభంజిక

17.జీవితాన్ని జీవించనీ !

18.ప్రళయం

19.అంతర్హితులు

20.నెత్తుటి నక్షత్రం

21.వేకువ రాగం

22.గతి తప్పిన ప్రయాణం

23.రాగ విధ్వంసం

24.పొరుగిల్లు

25.కన్నీటి బాల్యం

## నా మాట

అడపాదడపా రాసిన కవితలని దాచుకోవటం కానీ ఒక సంపుటిగా తీసుకు వచ్చే ప్రయత్నం కానీ నేనెప్పుడూ చేయలేదు . ఎంతో మంది మిత్రులు పుస్తకం వేయమని ఒత్తిడి తీసుకువచ్చినా నేను కొంచమైనా ఆసక్తి చూపించలేదు .

ఇదుగో ఇన్నేళ్ళ తరవాత ఎక్కడెక్కడో పుస్తకాల్లో వెతికి, దొరికిన కాసిన కవితల్ని టైప్ చేసి,“ ఇకతప్పదు పుస్తకం వేయ్యాల్సిందే ” అని ‘అరసి’ పట్టుబట్టడం వల్ల ఈకొన్ని కవితలు పుస్తక రూపంలోకి వస్తున్నాయి .

ఈ కవితల్ని ప్రచురించిన ఆంద్ర భూమి, ఆంద్ర ప్రభ ,ఆంధ్రజ్యోతి , వార్త దినపత్రికలకు నాకృతజ్ఞతలు .

నా పిల్లలు మానస , మనోజ్ఞలకి నా ఆశీస్సులు ... నా సహచరుడు ఆచార్య ఎండ్లూరి సుధాకర్ కి ధన్యవాదాలు .

అరసి కి నా ఆశీస్సులు ....

- పుట్ల హేమలత

## దాగుడు మూతలు

ఏ  అర్ధ రాత్రి లోనో

హఠాత్తుగా మేలుకుంటానా

నువ్వు గుర్తొస్తావు

అలవాటుగా నీ కోసం

గదిలో కెళ్ళి చూస్తాను

గోడల నిండా ఐశ్వర్యారాయ్

తెరలు తెరలుగా పరిహసిస్తుంది

నేను కోపంగా వెనుదిరుగుతానా !

కళ్ల నిండా నీళ్లతో

తలుపు చాటున

నీ కోసమే తను …

నేనిక్కడ

నీ కోసం అంగలార్చుతూ వుంటాను

నువ్వేమో

రంగుల సీతాకోక చిలుకల్ని

స్కార్ఫ్ గా ధరించి

ప్రకృతి అణువుకి కేంద్రకానివవుతావు

ప్రపంచపు పీఠ భూములపై

స్నేహ వర్షానిపై తొలకరిస్తుంటావు

మనసు క్షేత్రాలపై

చిన్ని మంచు బిందుపై ఆక్రమిస్తావు

అదాటుగా అలా చూస్తానా !

నీ 'ఆత్మ' వాహనమెక్కి

తూనీగపై భ్రమిస్తుంటావు

పాశపు ఉచ్చులు బిగిద్దామనుకుంటాను

చేతి లోని చేప పిల్ల జారిపోతుంది

తల నిండా

వెన్నెల కణాల రాలుతుంటాయ్

అబ్బురంగా పైకి చూస్తానా !

చందమామని కొరుక్కుతింటూ నువ్వు ...

సుధలు నిండిన నోటితో

ఫక్కున నవ్వుతూ వెక్కిరిస్తావు

చటుక్కున దోసిలి నిండుతుంది

**అమృతం ఉప్పగానూ ఉంటుందా ?**

**కలిసి నడుస్తున్న దారి**

**అర్ధాంతరంగా**

**కొండచిలువ నాలుకవుతుంది**

**గమ్యాలు వెతుక్కుంటూ**

**అటు నువ్వూ**

**ఇటు నేనూ**

**చివరి ముద్దైనా తీసుకోకుండా ...**

**(మానస కోసం ...)**



# <u>ట్రోజన్ హార్స్</u>

కలలన్నీ కరిగి కన్నీరయ్యాక

పాణి గ్రహణం అంటే

నువ్వు నాకు పట్టిన గ్రహణం

అని అర్ధమయ్యాక

ఇప్పుడు నా ఎలిజీనే నేరాసుకుంటున్నా......



* * *

ఇప్పుడు నా ముఖం

పగిలిన అద్దంలోని ప్రతిబింబంలా వుంది

కళ్ళ మోటబావులకి

మోటార్లు పెట్టి తోడినా

ఖాళీ కాని కన్నీటి బ్రతుకులు ...

కాటు వేసేందుకు

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Vekuva+Raagam

* * *